# - విజయ -

రచన: విజయ్ భాస్కర్.

నా పేరు ఆనంద్. నేను వరంగల్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాను మాకు ఎండాకాలం సెలవులు వచ్చాయి. చాలా సంవత్సరాల నుండి సెలవులకు నేను ఎచటికీ వెళ్ళలేదు. అక్కడే ఉండవలసి వస్తుంది ప్రతి సంవత్సరం ఒకే చోట గడపడం వలన నాకు విసుగు పుట్టింది. నా చిననాటి పాత స్నేహితుడయిన రాజా మద్రాస్‌లో ఉంటున్నాడు. ఒకసారి ఉత్తరం కూడా రాశాడు. సెలవుల్లో "మద్రాస్ రావా" అని. ఇప్పుడు నేను మద్రాస్ వెళ్ళడానికి నిశ్చయించుకున్నాను.

చిన్నతనం నుండి యుక్త వయసు వచ్చేవరకు నేను మద్రాస్‌లోనే ఉంటూ ఉండేవాడిని. మద్రాస్ వెళ్ళాలని నిశ్చయించుకోగానే పాత జ్ఞాపకాలన్నీ ప్రత్యక్షమయ్యాయి. ముఖ్యంగా సముద్రపు ఒడ్డు, ఆ సముద్రపు అలలు నా హృదయానికి ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తాయి. ఆ సముద్రపు ఒడ్డున ఎంతసేపు కూర్చున్నా తనివి తీరేది కాదు, యిటువంటి పాత జ్ఞాపకాలన్నీ నన్ను వ్యాకుల పరిచినయి, ఒక తంతి రాజాకు ఇచ్చి నేను మద్రాస్ బయలుదేరాను.

మరుసటి రోజు మద్రాస్ నాకళ్ళ యెదుట ప్రత్యక్షమయింది. మద్రాస్ సెంట్రల్‌లో అడుగు పెట్టానో లేదో, రాజా తన ప్రేమ బాహువుల్లో బంధించాడు,

---

1924 మే 7 న నిరాయుధుడైన సీతారామరాజును కాల్చి చంపివేసారు, కేడు ఘోరింత మంది, యింత డబ్బు తగుల బెట్టి కాల్చింది ఒక్క సీతారామరాజునే. కాని నాలో నుంచి చిందిన ఒక్కొక్క రక్తబొట్టు ఒక్కొక్క సీతారామరాజుగా అవతరించి మీకు పక్కలో బల్లెమై దేశమాత దాస్యశృంఖలాలు తెగగొట్టి మిమ్మల్ని కుక్కను కొట్టి తరిమినట్లు తరమక మానరు అంటూ ఆకరి శ్వాసమిడిచి విప్లవ సింహం, వీరకిశోరం, మన్యం వారి దేవుడైన శ్రీ అల్లూరు సీతారామరాజు అనంత వాయువుల్లో కలిసిపోయాడు,

---

"దుష్టుడా ఇంతకాలం తర్వాగ స్నేహితుడు జ్ఞాపకం వచ్చాడా!" అన్నాడు

నేనేమీ మాట్లాడలేక పోయాను. కాని, మా యిద్దరి నేత్రాల నుండి ఆనందాశ్రువులు వొలికి పడినై.

రాజా యింటిలోనే మకాం పెట్టాను, భోజనాలు ముగించిన తర్వాత రాజా చిరునవ్వుతో "ఒరే మిత్రమా సముద్రపు ఒడ్డుకు షికారుకు వెడదామా మనోల్లాసమయిన ఆ చల్లనిగాలులు, అలల నాట్యము, క్రొత్త క్రొత్త వింత వింత జంటలు చూస్తుంటే మనసుకు ఆనందంగా ఉంటుంది" అన్నాడు.

నేను నా అంగీకారాన్ని తెలిపాను. సాయంత్రం పూట మేము మాట్లాడుకుంటూ సముద్రపు ఒడ్డుకు చేరాము. అచటి వాతావరణం నా హృదయాన్ని ఆనంద పరిచింది. సాయంత్రం ముందుకు సాగుతుండడం మూలాన రకరకాల మనుష్యులతో, పడుచు జంటలతో అదొక స్వప్నంలా గోచరించింది.

"ఒరే మిత్రమా! ఇది స్వప్నంకాదు. వాస్తవం ఆనందించు" అంటూ వెన్ను చరిచాడు

ఇంతలో "ఏమండీ! నా ప్రియుడు శంకర్ కనిపించాడా?" అని "అరే నా శంకర్ వే! బ్రతికి అలల్లోంచి కొట్టుకు వచ్చావా?" అంటూ కిలకిలా నవ్వుతూ చప్పట్లు కొట్టింది ఒక పాతిక సంవత్సరాలు పడతి.

ఆశ్చర్యంతో గుడ్లు తేలవేస్తూ రాజా పై చూశాను, రాజా చిరునవ్వు నవ్వాడు.

"నా ప్రియుడు శంకర్‌వి కాదు. క్షమించండి" అంటూ ఏడుస్తూ వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి ప్రవర్తన చూసి నాకు పిచ్చిలేవడం ఒకటే తక్కువయింది.

నాకు ఆశ్చర్యంతో మాట పెగలటంలేదు. రాజా మాత్రం నవ్వుతున్నాడు.

"ఆమె ఎవరు?" అని అడిగాను.

"ఈమె విశయం నీకు చెప్పడమే మరిచాను. నీవు చాలా కాలం తర్వాత ఈ ప్రాంతానికి వచ్చావు అందువలన నీకు ఈ కథతో పరిచయంలేదు, దాదాపు అయిదు సంవత్సరాల క్రిందటి విషయం.

"శంకర్ అని ఒకతను మద్రాస్‌లో డాక్టర్ చదువుతుండేవాడు. తనతోటి విద్యార్థిని విజయతో చనువే

ర్పడింది. క్రమ క్రమే ఆ చనువే ప్రేమకు దారితీసింది. వారిద్దరూ ప్రతిరోజూ ఈ సముద్రపు ఒడ్డున ఒక గంట యినా గడిపేవారు. ఈ ప్రాంతంలో వారు త్రొక్కని స్థలమంటూ లేదు. చూడని వస్తువంటూ లేదు. వీరి ప్రేమకు అలలే సాక్ష్యాలన్నట్టుగా ఎప్పుడూ అలల్నే చూస్తుండే వారట.

“ఈ విషయం వారి పెద్దలకు తెలవకముందే మద్రాస్ నగరమంతా వ్యాపించింది. ఆ తర్వాత వీరి పెద్దలకు కూడా తెలిసింది. కాని వారి పెద్దలు ఈ పెళ్ళికి అంగీకరించినట్లు కనబడలేదు. అంగీకరించలేదు కూడా దాని కారణం, శంకర్ బ్రాహ్మణ యువకుడు విజయ ఒక హరిజన యువతి. ఏది ఏమయినా మనిద్దరు విడిపోకూడదను కున్నారు. కాని విధి వక్రించింది. విజయను వారి పెద్దలు ఇంటి నుండి గెంటి వేశారు. శంకర్‌ను మాత్రం ఎవరో సముద్రంలో పారేశారు. ఈ విషయం తెలిసిన విజయకు మతి భ్రమించింది. ఎప్పుడూ ఈ సముద్రపు ఒడ్డునే శంకర్‌ను కలవరిస్తూ, ఎవరైనా కొత్తవారు కనబడితే పలకరిస్తూ ఉంటుంది పాడుతూ ఉంటుంది. శంకర్, అని అరచి అరచి ఏడుస్తుంది” అని చెప్పాడు రాజా.

ఆ తర్వాత రెండు రోజులుండి మద్రాస్ నగరమంతా తిరిగి ఎన్నెన్నో క్రొత్త విషయాలను తెలుసుకుని నా ప్రాణ మిత్రుడయిన రాజాకు చెప్పి పాతజ్ఞాపకాలను, కొత్త అనుభవాలను నెమరు వేసుకుంటూ వచ్చేశాను.

ఎల్లప్పుడూ...
“ఎమరాల్డ్” బనియన్లనే ఉపయోగించండి.



26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

## — చిలిపి ప్రశ్నలు —

ప్ర : రాత్రి జాదరిని ప్రేమిస్తుంది పగలు జాలరిని వరిస్తుంది...ఎవరది?

జ : జాదగాడు చంద్రుడైతే జాలరివాడు సూర్యుడు. వలపించే వయ్యారి...నీలి సంద్రం...!

ప్ర : గతాన్ని భర్తిసాడు రేపును విశ్వసిస్తాడు...ఎవడు?

జ : ఆశాజీవి మానవుడే!

ప్ర : చిటికెలో నవ్విస్తుంది, క్షణంలో ఏడ్పిస్తుంది...ఏమిటది?

జ : అదే చిత్రమైన జీవితం!

ప్ర : ఈలవేస్తే పలుకుతుంది, గోల చేస్తే బెదిరిపోతుంది...ఏమిటి?

జ : అదే...వయసు పొంగు!

ప్ర : కన్నవారినైనా ఎదిరిస్తుంది, కాదంటే ప్రాణాలనైనా త్యజిస్తుంది...ఏమిటిది?

జ : అదే...నిర్మల పవిత్ర ప్రేమ!

ప్ర : మృదు మధుర ప్రణయం అతిమధుర సుఖం...ఏమిటది?

జ : అదే...వివాహ పర్వం!

ప్ర : గతాన్ని అవలోకిస్తూ వుంటుంది, రేపటికై నిరీక్షిస్తూ వుంటుంది...ఏమిటది?

జ : అదే ముసలితనం!

ప్ర : అన్నీ వినగలడు! అన్నీ చూడగలడు! అంతా వివరంగా రాస్తాడు...ఎవరు!

జ : అతడే భావుకుడు...కవితిలకుడు!

— “రాధేయ”.